జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 01 అక్టోబర్ 2025 పేజీలు : 14



2 లో..

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన హన్మాపూర్‌బ్రిడ్జ్



## స్థానిక ఎన్నికలతో ఓటర్లకు
# డబుల్ ధమాకా...!

- నాలుగు నెలల ముందే చెప్పిన "ప్రజాజ్యోతి" పత్రిక
- ఓటర్లకు దసరా దీపావళి సంతోషం...
- పోటీదారులకు ఖర్చుల సంకటం
- ఎన్నికలు కాంగ్రెస్ కు కత్తి మీద సామే..
- మదర్ డైరీ ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్

2 లో..





సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) :

స్థానిక సంస్థల ఎన్నికలు " ఓటర్లకు డబల్ ధమాకా" అందించనున్నట్లుగా నాలుగు నెలల ముందే "ప్రజాజ్యోతి" పత్రిక తెలిపింది. దసరా దీపావళి పండుగల సమయాల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ప్రజాజ్యోతి పత్రిక ముందుగానే వివరించింది. గత జూన్ నెలలోనే ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హడావిడి చేసింది.

# భువనగిరిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



వార్త 9లో

## ఎలాంటి తప్పులు లేకుండా జడ్పిటిసి,
# ఎంపీటిసి, ఎన్నికలు నిర్వహించాలి

6 లో..

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




# కృష్ణానదిలో విద్యార్థి గల్లంతు



8 లో..

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన హన్మాపూర్‌బ్రిడ్జ్

ఎమ్మెల్యే సాబ్ జర దేఖోపబ్లిక్ కి పరేషాని

ఇండ్ల మధ్యలో ఉన్నఇసుక లారీలను టాక్టర్లను తొలగించాలి

నూతనంగా నిర్మిస్తున్న కాంటాను వేరే చోటుకి మార్చాలి



పోలీస్ స్టేషన్ మున్సిపల్ లో ఫిర్యాదు

అఖిల పక్ష పార్టీ ల మరియు కాలనీ వాసుల డిమాండ్

**భువనగిరి,సెప్టెంబర్ 30**

(ప్రజాజ్యోతి)హన్మాపూర్ బ్రిడ్జ్ వద్ద అక్రమంగా నెలకొల్పిన ఇసుక లారీ లను,మరియు.టాక్టర్ లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు పోలీసులకు,ఫిర్యాదు చేసిన అఖిల,పక్ష పార్టీ ల నాయకులు కాలనీ వాసులు,ఈ సందర్భంగా పలువురు నాయకులు కాలనీ వాసులు,మాట్లాడుతూ,హన్మాపూర్ బ్రిడ్జ్ వద్ద,మదర్స మరియు పాఠశాల ఉందని.చుట్టూ ఇండ్లు ఉన్నాయని అక్కడ



కొంతమంది,ప్రభుత్వ అధికారుల పర్మిషన్ లేకుండా అక్రమంగా,లారీ లలో ఇసుక తెచ్చి టాక్టర్ లలో డంప్ చేస్తున్నారని దానితో ఇసుక మొత్తం రోడ్లపై పడి వాహనాలు,జారి ప్రజలు కింద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా అత్యవసర సమయం లో అంబులెన్స్ రావాలంటే దారి లేకుండ మొత్తం మొత్తం రోడ్డుకు,అడ్డంగా అడ్డగోలుగా లారీ లు టాక్టర్ లు పెడుతున్నారని దానితో కాలనీ వాసులు,సమయానికి రోగులను, ఆసుపత్రి కి తరలించకుండ పోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేసారు.మేము వెళ్లి లారీ యజమానులకు చెప్పగా సమస్యలు అవుతున్నాయని వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోకుండా ఎవరికి చెప్పుకుంటారో మీకు దమ్ము ఉన్న చోట చెప్పుకోండి అని తీవ్ర పరుశ పద జాలం తో దూశిస్తున్నారని అక్కడే మద్యపానం సేవిస్తూ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతున్నారని మీడియా కు తెలిపారు.అలాగే నూతనంగా మరో కాంట ను నిర్మిస్తున్నారని,కావున స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ పోలీస్ శాఖ మున్సిపల్ శాఖ ఇతర అధికారులు పట్టించుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికలతో ఓటర్లకు డబుల్ ధమాకా...!

## నాలుగు నెలల ముందే చెప్పిన "ప్రజాజ్యోతి" పత్రిక

## ఓటర్లకు దసరా దీపావళి సంతోషం... పోటీదారులకు ఖర్చుల సంకటం

## ఎన్నికలు కాంగ్రెస్ కు కత్తి మీద సామే.. మదర్ డైరీ ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) :**

స్థానిక సంస్థల ఎన్నికలు " ఓటర్లకు డబల్ ధమాకా" అందించనున్నట్లుగా నాలుగు నెలల ముందే "ప్రజాజ్యోతి" పత్రిక తెలిపింది. దసరా దీపావళి పండుగల సమయాల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ప్రజాజ్యోతి పత్రిక ముందుగానే వివరించింది. గత జూన్ నెలలోనే ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హడావిడి చేసింది. కానీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికల నిర్వహిస్తామని ప్రకటించింది. అప్పటికి బిసి రిజర్వేషన్ల బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయి. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదాలు వేస్తూ వెళుతుండడంతో హైకోర్టు మూడు నెలల్లో ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనితో ఆ రోజే ప్రజాజ్యోతి పత్రిక దసరా, దీపావళి పండగల సమయాల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలిపింది. ఇది ఓటర్లకు డబల్ ధమాకాగా ఉపయోగపడుతుందని, పోటీదారులకు మాత్రం ఖర్చుల ధమాకాగా మిగిలిపోనున్నట్లు తెలిపింది. హైకోర్టు తెలిపిన విధంగా మూడు నెలల సమయం కావస్తున్న రాష్ట్రపతి బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సంతకం చేయకపోవడంతో చట్టరూపం దాల్చలేకపోయింది. ప్రజాజ్యోతి పత్రిక తెలిపిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక జీవోను తీసుకువచ్చి ఎన్నికల నిర్వహణకు ముందుకు వచ్చింది. కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన రిజర్వేషన్ల చట్టం తో ఎన్నికల నిర్వహణ జరుగుతుందా లేదా అన్నది కూడా ప్రస్తుతం సందేహంగా మారిపోయింది. రాష్ట్రంలో ఐదు విడుదలగా ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచుల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసింది. కానీ 42 శాతం రిజర్వేషన్ల వల్ల రాష్ట్రంలో రిజర్వేషన్ల శాతం 50 శాతానికి మించి పోయిందని ఇది చట్టవుల్లంఘన కిందికి వస్తుందంటూ కొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఈ పిటిషన్లపై విచారించి అక్టోబర్ 8న తీర్పునివ్వడానికి నిర్ణయించింది. కోర్టు తీర్పుకు అనుగుణంగా అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందంటూ ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీలను సైతం ప్రకటించింది. హైకోర్టు తీర్పు ఎన్నికల కమిషన్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే స్థానిక సంస్థల ఎన్నికలు మళ్ళీ మొదటికే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.




### ఓటర్లకు పండగ..

### పోటీదారులకు సంకటం

స్థానిక సంస్థల ఎన్నికలు దసరా దీపావళి పండుగ సమయాల్లో రావడం వల్ల ఓటర్లకు పండుగల ఖర్చులు రాబట్టుకునే అవకాశం లభించినట్లు అయింది. తెలంగాణలో దసరా దీపావళి పండుగలు రెండు పెద్ద పండుగలే కావడం విశేషం. ఈ పండుగల సమయంలోనే ఓట్ల పండగ రావడం తో ఓటర్లలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి. తమకు పండగ ఖర్చులను పోటీ చేసే నాయకులే భరిస్తారనే ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ మామూలు సమయాల్లోనే మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికల ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పండగల సమయాలు అంటే పోటీ చేసే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నట్లుగా తెలుస్తున్నది. పండగ సమయాల్లో కాకుండా వేరే సమయాల్లో ఎన్నికలు నిర్వహిస్తే బాగుండేదని పోటీ చేసే అభ్యర్థులు అభిప్రాయ పడుతున్నట్లుగా తెలుస్తుంది. కానీ ఎన్నికలకు వెళ్లక తప్పని పరిస్థితిలో ఖర్చులకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రత్యర్థులు పెట్టే ఖర్చులకు దీటుగానే ఖర్చులు పెట్టాల్సిన అవసరం పోటీదారులకు ఏర్పడిందని చెప్పవచ్చు. డబ్బు ఖర్చు పెట్టుకునే అభ్యర్థులు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### అధికార కాంగ్రెస్ కు కత్తి మీద సామే.. మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు కత్తి మీద సాములాగా మారినట్లుగా తెలుస్తుంది. ఇటీవల మర్డర్ డైరీ కి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిని చవిచూసింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఎక్కువ శాతం సీతను గెలిపించుకోవాల్సిన పరిస్థితులు కాంగ్రెస్ కు ఏర్పడ్డాయి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రోజు రోజుకు ప్రజలలో ప్రభుత్వంపై అభిప్రాయాలు మారుతూ వస్తున్నాయి. ఎన్నికలు జరిగిన సమయంలో ఉన్న సానుభూతి కాస్త తగ్గిపోయినట్లుగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 80 శాతానికి పైగా స్థానిక సంస్థలను గెలిపించుకోగలిగింది. ప్రస్తుతం%జ%అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున రాష్ట్రంలో 80 శాతానికి పైగా అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. కానీ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అంత శాతం అభ్యర్థులను కాంగ్రెస్ ప్రభుత్వం గెలిపించుకుంటుందా అన్నది సందేహంగా మారినట్టుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల మదర్ డైరీ డైరెక్టర్లకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంతో సరిపెట్టుకోగా టిఆర్ఎస్ పార్టీ రెండు డైరెక్టర్లను కైవసం చేసుకున్నది. దీనిని బట్టి రైతులు కాంగ్రెస్ పార్టీపై కొంత కోపంగానే ఉన్నట్లుగా స్పష్టమవుతున్నది. ఈ పరిస్థితుల్లో జరుగుతున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ఎన్ని సీట్లు గెలిచినా ఓడిన సంతోషంగానే ఉండే పరిస్థితులు ఉంటాయి. ఎన్నికల్లో అధికార పార్టీని ఇరుకున పెట్టి ఓట్లు రాబట్టుకునే అవకాశం ప్రతిపక్షాలకు లభించినట్లుగా తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నుంచి గెలిపించుకునే వరకు అధికార పార్టీకి కత్తి మీద సాము లాగే పరిస్థితులు ఉండనున్నట్లుగా తెలుస్తుంది.

# నూనెగూడెం గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ఎస్బిఐ ఉద్యోగులు



**గుండాల సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎస్బిఐ మేనేజర్ సుద్దాల స్వానీత ఆదేశాల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందిస్తున్నామని అందులో భాగంగానే భారతీయ స్టేట్ బ్యాంక్ ఆదేశాల మేరకు మండలంలోని కొన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక బ్యాంక్ సిబ్బంది నవీన్ గంగాధర్ రాజమల్లు గిరిబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించేందుకు ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30,( ప్రజాజ్యోతి ):**

స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి పై ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించేందుకు పట్టణం లోని స్థానిక ఎస్వి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్ లు బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించిన ఫామ్ – 25 ( బ్యాలెట్ పేపర్ అకౌంట్ ), పోలింగ్ అధికారి డైరీ, పోలింగ్ అధికారి డిక్లరేషన్ లను ఎలా పూర్తి చేయాలి, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునే విధానంపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారులు ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసిల్దార్ సురేష్ కుమార్ లు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల ఎన్నికల సంఘం తీసుకువచ్చిన నియమావళి పై అవగాహన పెంచుకొని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మాస్టర్ శిక్షకులు అందించిన సూచనలు సలహాలు పాటిస్తూ ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్





పంచాయతీ అధికారి రాఘవరావు, ఎం ఈ ఓ బాలు నాయక్ తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ సిద్ధం కావాలి: జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**ఆలేరు, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

ఆలేరు నియోజకవర్గంలోని సిపిఐ పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యవర్గం, జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శుల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో నియోజకవర్గంలోని గ్రామ శాఖలన్నింటిలో సమావేశాలు జరిపి, బలమున్నచోట్ల సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులను సిద్ధం చేయాలి అన్నారు. ఎన్నికల్లో మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తాము అని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, చెడే




చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లురి రాజయ్య, ఉప్పల ముత్యాలు, పేరబోయిన మహేందర్, చిగుళ్ల లింగం, మండల కార్యదర్శులు కలిపెలి మహేందర్, గదగాని మాణిక్యం, చౌడబోయిన కనకయ్య, మారపాక వెంకటేష్, అనంతుల రామచంద్రయ్య, అన్నమైన వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, గుర్రం రాజమణి, జక్క దయాకర్ రెడ్డి, ఆలేటి బాలరాజు, గోరేటి రాములు, ఇంజి. హేమలత, మూలపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

## రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**

జగన్మాత దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ సమీపంలోని శ్రీనివాస కాలనీలో సూర్యసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన అమ్మ వారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు నియమనిష్ఠలతో జరుపుకునే దేవీ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫారుఖ్, మాజీ





కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, బూర రాములు,మురళీ, మహేష్, రాజేష్,సందీప్, నాగేశ్వరరావు,పృథ్వి, నాగయ్య, సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్

## ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో మొక్కలు నాటుతున్న పూల నాగయ్య

**ఆలేరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

మేరా యువ భారత్, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ 2025 కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు పూల నాగయ్య పలు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ నాయకుడు, గౌరవ అధ్యక్షుడు మంద సోమరాజు, తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఎస్ టి ఓ పరిగెల రాములు, పూల చంద్రకుమార్, కమాండర్ రాహుల్ తేజ, వంశీ, ఈశ్వర్, రవి కిరణ్, యాదగిరి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30,( ప్రజాజ్యోతి ):**

జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకున్నట్లైతే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. నిరంతర ప్రజలకు అందుబాటు నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం నిర్వహించే ఎర్రజెండాకు ఎన్నికల్లో ప్రజలు మద్దతు నిలిచి అత్యధిక స్థానాలకు గెలిపించాలని కోరారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన రిజర్వేషన్ కేటాయింపు లో అవకతవతలు జరిగాయని, వాటిని సవరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యుడు రవి నాయక్, వినోద్ నాయక్,శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, రేమిడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, బావాండ్ల పాండు, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, జటంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**




నిరంతరం ప్రజల ప్రక్షాన నిలబడి ఉద్యమిస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిలుగా, జడ్పిటిసిగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా, మండలలా సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామాలలో లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, వివిధ గ్రామాల్లో హైలేవల్ బ్రిడ్జిలను కాలువలపై నిర్మాణం చేయాలని నిరంతరం పోరాడుతుంది సిపిఎం అన్నారు. రైతాంగము, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, సంఘటిత ఆసంగటిత కార్మికుల సమస్యల పైన కూడా అనేక పోరాటాలు నిర్వహించినామని అన్నారు. గ్రామాలలో ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ ఇవ్వాలని గ్రామ గ్రామాన పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు.

# మోదీ జన్మదినం సందర్భంగా ఇరువురికి ఘన సన్మానం



**ఆలేరు, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలో సామాజిక, సాహిత్య రంగాలలో కృషి చేస్తున్న శ్రీ బండిరాజుల శంకర్, శ్రీ పోరెడ్డి రంగయ్యలను బీజేపీ ఆలేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్ గౌడ్, ఎలగల వెంకటేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వద్దేమాన్ నరేందర్, సేవా పక్షం కన్వీనర్ అయిలి సందీప్ గౌడ్, కో-కన్వీనర్ గుర్రం నరసింహులు, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, సీనియర్ నాయకులు కళ్లెం రాజు గౌడ్, కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా సంబరాలు శాంతియుతంగా జరుపుకోవాలని.ఎస్ ఐ యాకుబ్.

**అల్లరి మూకలు తస్మాత్ జాగ్రత్త.**

**మద్యం సేవించి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు.**

**నాగారం,సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి.**



మండల ప్రజలు దసరా ఉత్సవాలను శాంతియుత వాతావరణ జరుపుకోవాలని అల్లరి చేసి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ యాకూబ్ తెలిపారు. స్థానిక ఎన్నికల దృశ్య ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు చేయకూడదని ఫ్లెక్సీలు,బ్యానర్లు కట్టడం నిషేధమని అదేవిధంగా వాట్సప్ గ్రూపులలో పార్టీలకు సంబంధించిన పోస్టులు పెట్టరాదని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జ్యోతిబాపూలే సత్య శోధక్ సమాజ్ వార్షికోత్సవం: కుల నిర్మూలనపై ఆలేరు లో సదస్సు



ఆలేరు, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):జ్యోతిబాపూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ ఆవిర్భావ వార్షికోత్సవం పురస్కరించుకొని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుల నిర్మూలనపై న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అధ్యక్షతన అవగాహన ఆచరణాత్మక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ శ్రామిక ప్రజలను కులాల వారీగా విభజించి దోపిడీ చేస్తున్న మనువాద, బ్రాహ్మణీయ మతతత్వాన్ని చెరిపివేయడానికి ప్రజలను, ముఖ్యంగా దళితులు, బలహీన వర్గాలను ఐక్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే ల జీవితం ప్రగతిశీల ఉద్యమకారులకు ఆదర్శం అన్నారు. ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య లు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ, మోడీ, అమిత్ షా దేశ ప్రజలను మతం పేరుతో విభజించి పాలించే ప్రయత్నం చేస్తున్నారు. దేశంలో జరుగుతున్న అలజడులు విద్వేష రాజకీయాల ఫలితమే అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మామిడాల బాలమల్లేష్, తమ్మడి అంజయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, పంజాల మురళి, ఊరడీ రామచంద్రు, చింతకింది సత్యనారాయణ, ఓరుగంటి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శారాజిపేటలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో పలువురి చేరిక

ఆలేరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి): ఆలేరు మండల శారాజిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వీరిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సారే కావాలంటున్నారు. రేవంత్ రెడ్డి పాలనపై విసిగిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్ఎస్ వైపు వలసలు మొదలుపెట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది అన్నారు. గణేష్, అంజయ్య తదితరులు ఉన్నారు.



# దుర్గమాతకు పూజలు చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నేత చలమల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి మంగళవారం పూజలు నిర్వహించారు. దుర్గామాత ఉత్సవాలకు నిర్వహణకు 20116 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాసమల యాదయ్య, చిలువేరు నరసింహ, రతిపల్లి యాదయ్య ,మీనుగు గోపాల్, మైలారం రాములు, బైకని నరేందర్ యాదవ్, చిలుకూరు శ్రీనివాస్, చిలువేరు జున్ను, అరవింద రెడ్డి, అన్న మల్లేష్, యాదిరెడ్డి, వివేకానంద యువ కేంద్రం సభ్యులు నర్రా ప్రశాంత్ రెడ్డి, గొల్లూరి యాదగిరి సాగర్, విడం సాయి, నీళ్ల లింగస్వామి పాల్గొన్నారు.



## పల్లె ప్రకృతి వనం నరికివేత కలకలం:అధికారులు విచారణ



చేరి వేసిన చెట్లను పరిశీలిస్తున్న అటవీ అధికారి

ఆలేరు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పల్లె ప్రకృతి వనం చెట్ల నరికివేత మంగళవారం సంచలనంగా మారింది. 2020లో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో, దుర్గమ్మ గుడి సమీపంలోని ఒక ఎకరం ప్రభుత్వ భూమిలో పూలు, నీడనిచ్చే పలు రకాల మొక్కలు నాటి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. అయితే మంగళవారం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు యంత్రాల సహాయంతో వనంలోని "కోర్ కార్పస్" చెట్లను నరికివేసి డీసీఎం వాహనంలో తరలించేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి అక్కడికి చేరుకొని అక్రమ రవాణాను అడ్డుకున్నారు. అక్రమ రవాణాను గ్రామస్తుల ఫిర్యాదుతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికివేసిన ఘటన నిజమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించాం. తదుపరి చర్యలు తీసుకుంటారు అని తెలిపారు.

## చికెన్, మటన్ షాపులు బంద్ చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని చికెన్ మరియు మటన్ షాపుల యజమానుదారులు ఈనెల 2న గురువారం రోజున మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని షాపులు బంద్ చేయలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

### దుర్గా మాత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి)
మండల పరిధిలోని అరూరు గ్రామంలోని బిసి కాలనిలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత మండపంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రజలంతా దుర్గామాత కృపాకటాక్షములతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు అడగగానే శరన్నవరాత్రి ఉత్సవాలకు 11,011/-వేల రూపాయల పూజా సామాగ్రిని తన సొంత ఖర్చులతో ఇచ్చినందుకు వాకిటి పద్మా అనంతరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహా యాదవ్ నాయకులు బండారు చిన్న నర్సింహారెడ్డి,వెల్మినెటి పెంటయ్య,లోతుకుంట రాములు,లక్ష్మణ్, బైకాని మల్లేశం,చిలకమర్రి బ్రహ్మచారి,యాదయ్య ,మల్లేశం ,ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి విద్య కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.జె. ప్రసన్న కుమారి



**గరిడేపల్లి,సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

ఇంటర్న్ షిప్ లో విద్యార్థులు వృత్తి విద్యాకోర్సులు అభ్యసించడం వల్ల వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా జె.ప్రసన్న కుమారి అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా ఒకేషనల్ ట్రైనర్ సురభి నరేష్ ఆధ్వర్యంలో గరిడేపల్లి చందు స్టూడియో, హుజూర్ నగర్ రెయిన్ బో ఫ్లెక్స్ ప్రింటింగ్,కోదాడ శ్రీ శ్రీ డిజిటల్ స్టూడియోలలో పది రోజులు(ఎనభై గంటల)ఉచిత ట్రైనింగ్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ ఒకేషనల్ విద్య వల్ల విద్యార్థులకు ప్రయోగపూర్వ పరిజ్ఞానం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు జీవితంలో సొంతంగా నిలబడేందుకు విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందనీ ఆదర్శ పాఠశాల,కళాశాలలో సాధారణ విద్యతో పాటు,వృత్తి విద్యా శిక్షణల ద్వారా తెలంగాణ వొకేషనల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ కూడా ఇస్తున్నారని తద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలను పొందుతారని ప్రిన్సిపాల్ అన్నారు. నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే ఈ ఉచిత ట్రైనింగ్ కి సహకరించిన యమ్.కవిత,డి.నాగరాజు, బి.శంకర్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ సురభి నరేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికంలో సత్తా చాటేందుకు సిద్ధం గా ఉండాలి

### - మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30, ( ప్రజాజ్యోతి ):**

స్థానిక సంస్థల ఎన్నికల లో మిర్యాలగూడ నియోజకవర్గంలో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని కార్యకర్తలను కోరారు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు. మంగళవారం పట్టణంలోని స్థానిక బీఆర్ఎస్కార్యాలయంలో దామరచర్ల, వేములపల్లి మండలాల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూవిభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసర ముందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని,రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. మన పార్టీ గెలువకుండా కార్యకర్తలనుకాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని, అప్రముత్తంగా ఉండాలన్నారు. కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయ లేదని ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడు తున్నారని ఒక్క యూరియా బస్తాకోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారని దీనిని ప్రజల్లోకి బలంగాతీసుకుపోవాలన్నారు. పింఛన్లు పెంచలేదని, రుణ మాఫీచేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అంది పుచ్చుకోవాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు,కార్యకర్త కలిసి కట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపిం చేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు.ఈకార్యక్రమం లో దుర్గంపూడి నారాయణ రెడ్డి, బైరంసంపత్,ఎండి.యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, లావూరి మేగ్యా నాయక్, కటికం సైదులు రెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కొండారపు బ్రదర్స్, కొనకంచి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# దుర్గమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి...!

## - నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30,( ప్రజాజ్యోతి ) :**

హిందువుల అత్యంత పవిత్రమైన పండుగలో దసరా పండుగ ప్రత్యేకమని పది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన పలు అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు నిర్వహించే అమ్మవారి పూజల ఫలితంగా మిర్యాలగూడ నియోజకవర్గం లోని ప్రజలు అభివృద్ధి పథంలోకి రావాలని కోరారు. హౌసింగ్ బోర్డ్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు వడ్డించారు. జన్మదిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ రుణాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. దసరా వేడుకలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా టపాసులు కాల్చే సమయంలో చిన్నారులకు తగు సూచనలు ఇచ్చి తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి,మంత్రాల రుణాల్ రెడ్డి, చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, బెజ్జం సాయి తదితరులున్నారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదానం



**వలిగొండ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి మాత భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా జిట్టబోయిన నర్సింహా జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జిట్టబోయిన పద్మ మల్లేశం దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలోని భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని భక్తులకు అన్నదానం నిర్వహించడం మా పూర్వజన్మ సుకృతం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిట్టబోయిన బుచ్చమ్మ నాయకులు పులిపలుపుల రాములు,షేక్ రసూల్,అంబటి అంజయ్య,గుండు నర్సింహా, షేక్ ఇబ్బు,మురారిశెట్టి మనీ,గాజుల పృథ్వీ,శివాజీ యూత్ అధ్యక్షులు అంబటి గిరి ఉపాధ్యక్షులు పైళ్ల మచ్చగిరి కార్యదర్శి పాలబిందెల నరేష్ సభ్యులు అంబటి సాయికుమార్,అరూర్ రమేష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలలో విజేతలకు బహుమతులు ప్రధానం



**నాగార్జునసాగర్ సెప్టెంబర్:30 (ప్రజా జ్యోతి)**

పైలాన్ కాలనీలో సోమవారం రాత్రి నిర్వ హించిన సద్దుల బతుకమ్మ సంబరాలలో విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు,బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి అందంగా పూలతో బతుకమ్మను తయారుచేసిన మహిళల జాబితాలలో మొదటి బహుమతి స్వాతి,రెండవ బహుమతి లలిత,మూడో బహుమతి భారతి,కి అందజేశారు,ఈ బహుమతులను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మల్లికార్జున,రమణ,పద్మ,బుజ్జిబాబు,మధిర రాములు,శ్రీను,తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు,ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి సంవత్సరము బతుకమ్మ సంబరాలను పైలాన్ బస్టాండ్ స్టేజి పైన ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం చాలా సంతోషకరమని అన్నారు,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎలాంటి తప్పులు లేకుండా జడ్పిటిసి, ఎంపిటిసి, ఎన్నికలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పిటిసి, ఎంపీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పిఓ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు .పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలన్ని ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ సామాగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను ఏర్పాటు చేసుకొని చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ ను సరిపోల్చుకోవాలని చెప్పారు. పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మలగన్న అమ్మకు ఘనంగా బోనాలు, అగ్నిగుండం ప్రవేశాలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30,( ప్రజాజ్యోతి ):**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మాడుగులపల్లి మండలం అభంగాపురం లో అమ్మలగన్నయమ్మ దుర్గామాతకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు గ్రామస్తులు అందరూ కలిసి ఇంటింటా బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా దుర్గమ్మ అలయానికి వెళ్లి బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మేళ తాళాలు కోలాటాలు నృత్యాలతో బోనాలు ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో తిరుగుతూ అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయాల ఎదుట నిమ్మకాయలతో దీపాలు వెలిగించి మొక్కులుతీర్చుకున్నారు. రాత్రి అగ్నిగుండం ఏర్పాటుచేసి దుర్గమ్మ మాల వేసినటువంటి స్వాములు, పలువురు భక్తులు కణకణ మండే అగ్నిగుండాల నుండి నడుచుకుంటూ వెళ్లి, తమ భక్తిని చాటుకున్నారు. ఈ అగ్నిగుండాలను చూసేందుకు గోగువారి గూడెం గజలాపురం పెద్దదేవలపల్లి పూసలపాడు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ సర్వ దుఃఖాలకు మూలమైన 'అరిషడ్వర్గాలు' (కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాశ్చర్యం) దహించి వేసి ప్రశాంత జీవితాన్ని సిద్ధింపచేసే 'అగ్నిగుండాల' ప్రవేశ కార్యక్రమ%శీ% జరుపుకోవటం ఎంతో సంతోషకరమన్నారు. అమ్మవారి దయతో పాడిపంటలు మంచిగా పండాలని,గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.



# ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**నల్గొండ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**





రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లపై రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతిపాదించడం జరిగిందని, మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18 , రెండవ విడతన చండూరు, మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదించగా, మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు, రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పార్టీల ఏజెంట్లు పోలింగ్ స్టేషన్లోనికి ఉదయం 6 గంటలకు వెళ్లాలని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించమని, మున్సిపాలిటీల లో ఎన్నికల కోడు అమలులో లేదని, అట్టి ఏరియాలో అభివృద్ధి పనులు అధికారులతో నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ వంటివి ఉండవని తెలియపరిచారు. తాగునీరు, విద్య వైద్యం కు సంబంధించి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా మందిరాల లోకి ఎటువంటి పార్టీ జెండాలతో ప్రవేశం లేదని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేసినచో డిపిఆర్ఓ ద్వారా తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీలు పర్మిషన్ లేకుండా చేయరాదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. 48 గంటలు ముందే ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా జిల్లా పాలన యంత్రంగానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ గుమ్మల మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, సిపిఐఎం తరఫున నర్సిరెడ్డి, బిజెపి లింగస్వామి, బిఎస్పీ నుండి యాదగిరి, ఆమ్ఆద్మీ పార్టీ నుండి అహ్మద్, అద్దంకి రవి, బీఎస్పీ నుండి భీం ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నాంపల్లి, సెప్టెంబర్,30(ప్రజా జ్యోతి): మండల కేంద్రానికి చెందిన గాదెపాక రాములు, బిక్షమయ్య, ఎదుల్ల నరసింహ ఇటీవలే మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్,తాజా మాజీ వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,పంగ కొండయ్య, జర్నలిస్టులు కామిశెట్టి యాదయ్య, గాదెపాక రవీందర్, కాంగ్రెస్ నాయకులు గాదెపాక రమేష్, ఎదుల్ల రాములు, పన్నాల మల్లయ్య, శ్రీకాంత్ ,మహేష్ ,నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలో మటన్,చికెన్,చేపల దుకాణాలు బంద్

## మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):అక్టోబర్ 2 న మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలో మటన్,చికెన్,చేపలు దుకాణాలు బంద్ చేయాలి అని మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి అన్నారు.ఇట్టి విషయమై పట్టణంలోని మటన్,చికెన్ చేపలు,హెూటల్స్,బార్స్,రెస్టారెంట్ వారికీ నోటీసులు జారీ చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.కావున సంబంధిత షాపుల యజమానులు ఎవరు ఆయిన మటన్,చికెన్,చేపలు అమ్మితే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పటేల్ నగర్ లో ఘనంగా మహా చండీ హెూమం

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని పటేల్ నగర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం 9వ రోజు అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కుంకుమ పూజలు నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని మహా చండీ హెూమం వేద పండితులు కనుల పండువగ నిర్వహించారు. దుర్గాదేవి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అనంతగిరి, సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-99 వరకు 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఒకరునొకరు ఆలింగనం చేసుకుని,ఆప్యాయంగా పలకరించుకున్నారు.తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. స్నేహితులంతా కలిసి ఉత్సాహంగా,ఉల్లాసంగా స్కూలు గ్రౌండ్లో కాలం గడిపారు. కలిసి చదువుకొని 31 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని,విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# విజయదుర్గమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలి

**మఠంపల్లి సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కనక దుర్గమ్మ నవరాత్రుల్లో భాగంగా మహా అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభం చేశారు.ముందుగా అమ్మవారిని దర్శించి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ వారు శాలువాతో మన్నెం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు.



# కృష్ణానదిలో విద్యార్థి గల్లంతు

## గాలింపు చర్యలు చేపట్టిన స్థానిక సీఐ

నాగార్జునసాగర్ సెప్టెంబర్:30(ప్రజా జ్యోతి)





విహారయాత్రకు వచ్చి కృష్ణానదిలో విద్యార్థి గల్లంతైన సంఘటన మంగళవారం నాగార్జునసాగర్ లో చోటుచేసుకుంది, నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాద్ కూకట్పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నల్ల చాణిక్య 16 తండ్రి సుమన్,తన ఆరుగురు స్నేహితులు కలిసి మంగళవారము నాగార్జునసాగర్ చూడటానికి వచ్చారు,వీరు నాగార్జునసాగర్ చూసి డ్యామ్ దిగువ భాగంలో ఉన్న ఆంజనేయ స్వామి పుష్కర ఘాట్ వద్ద నీళ్లలోకి దిగిన అనంతరం వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతుండడంతో,నల్లా చాణిక్య ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు వారి స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ కూడా ప్రయత్నం ఫలించలేదు ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారా అందించడం తో స్థానిక సీఐ శ్రీను నాయక్, తిరుమలగిరి- సాగర్ ఎస్ఐ వీరశేఖర్ సిబ్బందితో కలిసి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు,ఈ కేసును తిరుమలగిరి-సాగర్ ఎస్ఐ వీరశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదానం





గుండాల సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి ):

మండల కేంద్రంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలోని భక్తులకు అన్నదాన దాతలు పొడిచేటి వెంకన్న ఆవుల కొండయ్య బంగారోజు చంద్రమౌళి చారి సుధగాని బాలకృష్ణ కొడపర్తి బిక్షం సూదగాని సత్యనారాయణ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని భక్తులకు అన్నదానం నిర్వహించడం మా పూర్వజన్మ సుకృతం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు ఆవుల యాదగిరి సుధగాని బాలకృష్ణ ఆవుల వెంకన్న బంగారోజు సోమాచారి ఆవుల సాయి ప్రసాద్ అత్తి శ్రీకాంత్ సుదగాని యాదగిరి కోడపర్తి శేఖర్ పరమేష్ మచ్చగిరి అనిల్ కమిటీ సభ్యులు తదితరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,



సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి) : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరారెడ్డి కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి అన్ని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రిజర్వేషన్లకు అనుకూలంగా ఎంపీటీసీ జెడ్పీటీసీ అభ్యర్థులుగా పోటీ చేసే వారి పేర్లను తీర్మానించి మండల కమిటీకి పంపించాలని సూచించారు. పార్టీ సూచించిన వివరాల ప్రకారం ఎన్నికల్లో అభ్యర్థులను పోటీకి నిలుపుతామని వివరించారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి గెలుపుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు సుర్వి రాజ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, నాయకులు భాస్కర నరసింహ, వంగరి రఘు, బండమీది కిరణ్, చిలివేరు వెంకటేశం, నందగిరి జగత్ కుమార్, గొల్లూరి యాదగిరి సాగర్, కుకుడాల మహేందర్రెడ్డి, ఆత్కూరి రాములు, భూస శ్రీను, కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, వెలిజాల శ్రీను సుర్వి వెంకటేష్ గౌడ్ సంగిశెట్టి లక్ష్మీనారాయణ వుష్కాగుల గిరి బాబు గౌడ్, కోడూరు బీరప్ప, ఉడుగు నాగరాజుగౌడ్, బద్దం యాదయ్య, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

నాంపల్లి, సెప్టెంబర్, 30(ప్రజాజ్యోతి)బీమండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం అడిషనల్ డిస్టిక్ ఎలక్షన్ అధికారి పివిఎస్ఆర్ శర్మ అధ్యక్షతన జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ చేపట్టారు. ఎన్నికల శిక్షణ ఇన్చార్జీలు బాలాజీ, శ్రీధర్ రెడ్డి ప్రభుత్వ గెజిటెడ్ అధికారులకు, జూనియర్ కళాశాల లెక్చరర్, ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. స్థానిక ఎన్నికలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా శిక్షణలో సూచించారు. శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లికార్జునరావు, ఎంపీఓ ఝాన్సీ ఉన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

వలిగొండ సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి)



మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మహిళలు మంగళవారం సద్దుల బతకమ్మ పండుగ సందర్భ గా వివిధ రకాల తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒక చోట చేరి బతుకమ్మ పాటలు పాడుకుంటూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి మహిళలతో బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళలు గౌరమ్మకు పూజలు నిర్వహించి ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. అనంతరం బతుకమ్మలను గంగ వాడికి చేర్చారు. ఎమ్మెల్యే మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



# అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో మటన్ ,చికెన్,చేపల షాపులు మూసివేయాలి..!

## - మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30,( ప్రజాజ్యోతి):



అక్టోబర్ 2 న మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో మటన్,చికెన్,చేపలు షాపులను బంద్ చేయాలి అని మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ కోరారు. ఇప్పటికే ఇట్టి విషయమై పట్టణంలోని మటన్, చికెన్ చేపలు, హొటల్స్, బార్స్, రెస్టారెంట్ వారికీ నోటీసులు జారీ చేయుట జరిగింది అన్నారు. కావున సంబంధిత షాపుల యజమానులు ఎవరు ఆయిన మటన్,చికెన్,చేపలు జరుగుతుందని హెచ్చరించారు అమ్మిన, మద్యం విక్రయాలు జరిపిన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎన్నికల నిర్వహణపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : -మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి

**నిడమానూరు, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**

ఎన్నికల నిర్వహణపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి అన్నారు.ఎంపిటిసి, జెడ్పీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి తెలిపారు .మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు నిడమానూరు రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎన్నికల నియమ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.అదేవిధంగా పిఓ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలన్నారు . పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలన్ని ఉండాలి ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ సామాగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను ఏర్పాటు చేసుకొని చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ ను



సరిపోల్చుకోవాలని చెప్పారు. పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలి .లేకపోతే ఎన్నికల నియమ,నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోనగిరి వెంకన్న, ఎంఈవో లావూరి వెంకన్న నాయక్,హెడ్మాస్టర్ లు సుదర్శన్ ,గణేష్, ఏపిఎం , వివోఏ లు , శిక్షణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# దుర్గాదేవి అలంకరణలో కనకదుర్గ అమ్మవారు

### -కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**నిడమానూరు,సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**



నిడమానూరు మండలంలోని రాజన్నగూడెం కనకదుర్గమ్మ దేవాలయంలో, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం భక్తులు



పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా తోమ్మిదో రోజు అమ్మవారు భక్తులకు శ్రీ దుర్గాదేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మలు,దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ను ఢీ కొట్టిన కారు

### భర్త మృతి, భార్య, కుమారుడికి గాయాలు

చౌటుప్పల్, సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మండల పరిధిలోని దామెర గ్రామం దాటిన తర్వాత మూలమలుపు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భర్త మరణించగా భార్య, ఇద్దరు కుమారులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మహంకాళి సురేష్ (38), తన హెూండా షైన్ బైక్ పై అతని భార్య కవిత (30), ఇద్దరు కుమారులు మహంకాళి గౌతమ్ (12), మహంకాళి యశ్వంత్ (9) లను ఎక్కించుకొని తన అత్తవారింటికీ సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగంవారిగూడెం కు వెళ్తుండగా మార్గమధ్యలో చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామ శివారులో ఉన్న మూల మలుపు వద్ద నారాయణపురం వైపు నుండి ఎదురుగా అతివేగంగా వచ్చిన కారు బైక్ ను ముందు నుండి బలంగా ఢీ కొట్టింది.



ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహంకాళి సురేష్ అక్కడికక్కడే మరణించగా అతని భార్య, ఇద్దరు పిల్లలు కూడ తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి గాయపడిన వారిని మెరుగైన చికిత్స కొరకు ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ లో చేర్పించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై రమేష్ తెలిపారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, అన్న ప్రసాదం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్క్ ఆవరణలో ఉత్సవ కమిటీ ప్రతిష్టించిన శ్రీ దుర్గాదేవి మండపం వద్ద మంగళవారం పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సిఐ మన్మధ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్, ఎస్సై యాదగిరి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, సోమవరపు సత్తయ్య, మొగుదాల రమేష్, బాల్యం వెంకటాచలపతి, కర్నాటి శ్యాంప్రసాద్, ఊడుగు రమేష్, ఉత్సవ నిర్వాహకులు ముత్యాల హన్మంత రెడ్డి, రవ్వ విజయ్ కుమార్, సందగళ్ళ నాగరాజు, తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ, జక్కర్తి శేఖర్, చింతల తిరుమలరెడ్డి, చెరుకు లింగస్వామి, నలపరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**భువనగిరి,సెప్టెంబర్ 30**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని 28వ వార్డులో మాజీ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్,ఆధ్వర్యంలో దసరా పండుగను సందర్భంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ బతుకమ్మ సంబరాలలో మహిళలందరూ గౌరమ్మను,తీరొక్క పూలతో పేర్చి,బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో,బంగారు బతుకమ్మ ఉయ్యాలో అనుకుంటా పిల్ల పాపలతో సహా పండు ముసలి వాళ్ళు ఆటపాటలు ఆడి ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు మహిళలు మాట్లాడుతు మాజీ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ ఏ పండుగ వచ్చిన మా వార్డులోని మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారని ఎల్లప్పుడూ మాకు సహకరిస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్ని అమలయ్యే టట్లు చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే ఈసారి కూడా ఖచ్చితంగా వారినే కౌన్సిలర్ గా ఎన్నుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో కైరం కొండ రాజు వార్డు మహిళలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

